3. పరుల యాత్మ విమోచనంబు – ప్రభువు కోరు బహుమానంబు = పరదుఁ డౌ క్రీస్తును నీవెట్లు – వట్టి చేతులతో దర్శింతు ॥నాత్మలను॥

4. నీతిమార్గము ననుసరింప – నిత్యమును జక్కఁగ వర్తింపఁ = పాతకులఁ ద్రిప్పెదు సద్భక్తుల్ – జ్యోతులట్లు బ్రకాశించెద రిఁక ॥నాత్మలను॥

5. జీతనాతంబులు లేవని – సిగ్గుపడకు మిది కాదని = ప్రీతితో నాత్మలను గడింప – నీతి మహిమ మకుటంబులునౌ ॥నాత్మలను॥

6. నీ యమూల్య తరుణంబుల – నీ ప్రశస్తదానంబుల = వేయియేల నీ సర్వంబు – విభుని సేవకు నీ వర్పించు ॥మాత్మలను॥

– *మల్లెల దావీదు*

## 462 యేసును వెంబడించుము

రా –శంకరాభరణము తా–ఆది

జయప్రభు యేసునె వెంబడించుచు – జయముగ నడచెదము – యేసుతో జయముగ వెడలెదము = ప్రియుడగు యేసుని ప్రేమను చవిగొని – పయనము జేసెద మా ప్రభు వెంబడి ॥జయప్రభు॥

1. ఆదరణయు అధికబలమును ఆత్మఖడ్గమును – అవనిలో అందరి రక్షయును = ఆదర్శంబౌ ఆయన వాక్యమే – అనిశము మనకిల మార్గము చూపగ ॥జయప్రభు॥

2. ధర విరోధులు మమ్ము జుట్టగ – దరి జేరెద మేసున్ – ప్రభుని దరిజేరెద మేము = ధాత్రి దురాశల డంబములన్నిటి – మైత్రిని వీడి నడచెద మేసుతో ॥జయప్రభు॥

3. మా ప్రభు జూమును నీదు మార్గపు – మాదిరి జాడలను – నీ దగు = మాదిరి జాడలను = మా పాదములను తొట్రిలకుండగ – మా కిదు బలమును యీా కృపాదినమున ॥జయ ప్రభు॥

4. మా కొరకై నీవు నడచిన– మార్గము జూడగను – మేము మార్గము జూడగను = మా రక్షక నీ అడుగుజాడలు – మరువక విడువక నడువగ కృపనిదు ॥జయప్రభు॥



5. ఇహపరముల నినుగాక ప్రేమతో – ఎవరిని గొలిచెదము? – ఎవరిని ప్రేమింప వశమె? = విహరించెదము యేసుని వెంబడి – మహిమ రాజ్యమున యేసుని గొలువగ ॥జయప్రభు॥

– *ఎ. చార్లెస్ కిన్సింగర్*

## 463 సువార్త సేవాభారము

రా –ఆనందభైరవి (చాయ : ఎంతో సుందరమైనవి) తా–త్రిపుట

భారమైనది సేవ – మరణము కన్న – భారమైనది సేవ = ఘోరనరకపు దారి – చేరి నడచెడివారిన్ జేరి వారితో – సంప్రదించి ప్రభువును చూపి – ఘోరనరకపు బాధలన్నియు – కూర్మితో వినజెప్పి – మోక్షపు – దారికిని – నడిపించి – యేసుని – దాపునకు నడిపించుదారి ॥

1. దురితదుర్గతి నశియించు వారినిజూచి – పరితాప – మొందవలయున్ = మారమనసు నొంది – చేరి ప్రభునితో కలిసి – ఘోరపాపిని నేనని – వేడి – సిలువ ధ్యానించి = దురితములను – చేయనని తీర్మానములను చేసికొని – రక్షింపబడినది గురుతుగ సాక్ష్యంబునిచ్చుటయే దారి ॥

2. ప్రథమ దశభాగంబుల – ప్రభునకు నిచ్చి – ప్రతిదినము ప్రార్థింప వలెన్ = అథములగు – బీదలకు నాధారముల నొసగి –విధిగ భక్తుల – నాదరించి – సవరించి = ప్రభువు వాక్యము – చదువుకొనుచు – ప్రభుని పాటలు పాడుకొనుచు – ప్రభుని వేదము ప్రచురపరచి – పదిలముగ – జీవించకోరి ॥

3. దేశదేశముల తిరిగి – దేవుని వాక్యము – దేశప్రజలకు చాటవలెన్ = ఆశాదురాశలను – కోసివేసి యేసు – దాసులను జేసి – వెలిగించి తిలకించి = యేసుభక్తుల పదిలపరచి యేసుతో – పరిచయము చేసి – యేసును ధరియింప జేసి – యేసుతో నివసించుదారి ॥

– *కేసానపల్లి అబ్రహాము*